క్లుప్తంగా

లక్ష్మయ్య మృతి తీరని లోటు



లక్ష్మయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న కేజీ మస్తాన్

కొండపి: విశ్రాంత ఉపాధ్యాయుడు, యూటీఎఫ్ నాయకుడు ఎనమద్ది లక్ష్మయ్య మృతి తీరని లోటు అని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు కేజీ మస్తాన్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక పోరాటాలకు సంఘీభావం తెలుపుతూ అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారన్నారు. లక్ష్మయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వై.రూబేను, బుజ్జి, బడుగు నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

నాగేశ్వరరావు సేవలు అభినందనీయం



నాగేశ్వరరావు దంపతులను సన్మానిస్తున్న అధికారులు

పొన్నలూరు: విధి నిర్వహణలో డిప్యూటీ మండల అభివృద్ధి అధికారిగా నాగేశ్వరరావు సేవలు అభినందనీయమని ఎంపీడీఓ డాక్టర్ సుజాత అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈఓఆర్డీగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన కారంశెట్టి నాగేశ్వరరావును గురువారం ఘనంగా సన్మానించారు. పలువురు మాట్లాడుతూ పంచాయతీరాజ్ విభాగంగలో ప్రజలకు అనేక సేవలు అందించి మంచి పేరు పొందారన్నారు.

దివ్యాంగ విద్యార్థులకు పరికరాల పంపిణీ



దివ్యాంగ విద్యార్థులకు పరికరాలు అందచేస్తున్న డిప్యూటీ డీఈఓ శ్రీనివాస్

కనిగిరిరూరల్: సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు వీల్‌చైర్స్, వినికిడి యంత్రాలు, బ్రెయిలీ కిడ్స్, రొలేటర్స్, చంక కర్రలు, యు డీ ఐడీ కార్డులను డిప్యూటీ డీఈఓ ఎం శ్రీనివాసు చేతుల మీదుగా పంపిణీ చేశారు. తొలుత భవితా విద్యా వనరుల కేంద్రాన్ని డిప్యూటీ డీఈఓ సందర్శించారు. ఎంఈఓ యువీ నారాయణరెడ్డి, కాంప్లెక్స్ చైర్మన్ యు సంజీవి, హెచ్ఎంలు ఖాదర్‌బాషా, ఐఈఆర్‌టీలు ఎం సైమన్, గోపాలకృష్ణయ్య, ఎస్‌కే హబీబా, విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యాలయానికి కుర్చీల అందజేత



కుర్చీలు అందజేస్తున్న దాత పందిటి హరీష్

పామూరు: కస్తూరి బాగాంధీ బాలికా విద్యాలయానికి దాతలు సొంత నిధులతో కుర్చీలు సమకూర్చి అందజేయడం అభినందనీయమని విద్యాలయం ప్రిన్సిపాల్ కటకం సజన అన్నారు. పామూరుకు చెందిన ఆర్యవైశ్యసంఘం ఉపాధ్యక్షుడు పందిటి హరీష్ తన సొంతనిధులతో కుర్చీలు సమకూర్చి వాటిని గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సజనకు అందజేశారు. దాతకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యాలయం ఏఓ వాణి, ఆర్యవైశ్యసంఘం నాయకులు పెసల నరసింహారావు, సోమిశెట్టి శ్రీనివాసులు, లక్ష్మీనారాయణ, పి.చలపతి, ఉపాధ్యాయినులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క స్వైరవిహారం



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆలా శివనాగరాజు

హనుమంతునిపాడు: మండల పరిధి వీరరాంపురంలో గురువారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఆలా శినాగరాజును, గొర్రెలను, కుక్కలపై దాడి చేసి గాయపరిచింది. స్థానిక ప్రాథమిక పాఠశాల సమీపంలో కూర్చొని ఉన్న ప్రజలపై పిచ్చికుక్క దాడి చేసింది. దాడిలో ఆలా శినాగరాజును కంటి వద్ద, కాళ్లకు చేతికి గాయాలయ్యాయి. అక్కడున్న వారు కుక్కను రాళ్లతో కొట్టి తరిమారు. తరువాత గ్రామంలో అడ్డం వచ్చిన కుక్కలను, గొర్రెలను కరిచి గాయ పరిచినట్లు గ్రామస్తులు తెలిపారు. పిచ్చికుక్క దాడిలో గాయ పడిన శివనాగరాజును 108 వాహనంలో కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పిచ్చికుక్క స్వైర విహారంతో గ్రామస్తులు భయ భ్రాంతులకు లోనవుతున్నారు.

ప్రజారోగ్యం దేవుడికెరుక

- నీటి ట్యాంకుల్లో కానరాని క్లోరినేషన్
- చింతలపాలెం, శంఖవరం ఓహెచ్‌ఆర్ ట్యాంకుల నిచ్చెనలు విరిగిన వైనం
- ఏళ్లు దాటుతున్నా.. జరగని ట్యాంకుల శుభ్రత
- పట్టించుకోని మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు



చింతలపాలెంలో విరిగిన ఓహెచ్‌ఆర్ ట్యాంక్ నిచ్చెన



చింతలపాలెం ఎస్సీ కాలనీ ట్యాంక్ వద్ద ఇది దుస్థితి



శంఖవరంలో ఓహెచ్‌ఆర్ ట్యాంక్ విరిగిన నిచ్చెన

మున్సిపాలిటీలోని వార్డులు	20
పట్టణ విస్తీర్ణం	24.5 చ.కి.మీ
పట్టణ ఓటర్లు	34,800
పట్టణ జనాభా	52,500
సచివాలయాలు	12
పట్టణంలోని గృహాల సంఖ్య	14,250
మున్సిపల్ వార్షిక ఆదాయం	రూ.14 కోట్లు
ఏడాదికి ఇంటి పన్నులపై వచ్చే ఆదాయం	రూ.4 కోట్లు

కనిగిరిరూరల్: వాతావరణం మారుతుంది. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి.. ప్రధానంగా పట్టణాల్లో నీటి కాలుష్యం వల్ల రోగాలు ప్రబలే ప్రమాదం అధికంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. మరో వైపు అధ్వాన్న పారిశుధ్యంతో దోమల ఉత్పత్తి కేంద్రాలు మారిగా.. మురికి నీటి కాలువలు శుభ్రం లేక వ్యాధులు విజృంభించే అకాశాలు మెండుగా ఉన్నాయి. ఇలాంటి తరుణంలో మున్సిపల్ అధికారులు కేవలం ప్రచార ఆర్భాట కార్యక్రమాలు.. మొక్కుబడి ఆరోగ్య అవగాహన కార్యక్రమాలతో మమ అనిపించి చేతులు దులుపుకున్నారు. ట్యాంకుల క్లోరినేషన్ గురించి పట్టించుకోకపోవడంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడింది. కేవలం పన్నుల వసూళ్లకే సచివాలయ సిబ్బందిని పరుగులు పెట్టిస్తున్న మున్సిపల్ అధికారులు, పాలకులు ప్రజారోగ్య పరిస్థితి పై కనీస దృష్టి సారించడం లేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి.

పట్టించుకునేదెవరు..?

కనిగిరి పట్టణంలోని 20 వార్డుల్లో ఓహెచ్‌ఆర్ ట్యాంకులు సుమారు 7 వరకు ఉండగా.. మినీ ట్యాంకులు 20కి పైగా ఉన్నాయి. ప్రధానంగా మున్సిపాలిటీలోని విలీన గ్రామాలైన శంఖవరం, చింతలపాలెం, కాశీపురం, టకారిపాలెం, కాశిరెడ్డి నగర్, దేవాంగనగర్, మాచవరం గ్రామాల్లో ఓహెచ్ ఆర్ ట్యాంకుల ద్వారానే ఆయా గ్రామాల్లోని ప్రజలకు నీరు సరఫరా అవుతోంది. ఇక ప్రధాన పట్టణంలోని 13,19, 14,15,17 వార్డుల్లో, 18 వార్డులోని కొంత భాగం పట్టణంలోని పంచాయతీ హయాం నుంచి అతి పురాతనంగా ఉన్న కొండపైన ట్యాంక్ ద్వారా వీధి కుళాయిలకు నీటిని సరఫరా చేస్తారు. వీటిలో ఏదో ఒకటి రెండు తప్పా.. మిగతా ఓహెచ్‌ఆర్, మిని ట్యాంకులన్నీ శుభ్రం చేసి ఏళ్లు గడుస్తున్నాయంటే అతిశయోక్తి కాదు.

అసలు బ్లీచింగ్ పౌడర్, సున్నం ఉందా..?

మున్సిపాలిటీలో ఏదో ఎమ్మెల్యే, మంత్రుల పర్యటనల్లో తప్ప ఎక్కడా బ్లీచింగ్, సున్నం చల్లిన దాఖలాలు కన్పించడం లేదు. అసలు మున్సిపాలిటీలో బ్లీచింగ్, సున్నం ఉందా.. ఉంటే ఎక్కడెక్కడా.. ఏ రోజు ఏ వార్డుల్లో చల్లిస్తున్నారో.. కనీస ఆవార్డు ప్రజాప్రతినిధులకు కూడా తెలియని పరిస్థితి. ఎమ్మెల్యే, మంత్రుల పర్యటన సమయాల్లో కూడా బ్లీచింగ్ పౌడర్ వాసన కనిపించడం లేదు. తెల్ల సున్నం గీరలు మాత్ర వేస్తున్నట్లు ఆరోపణలున్నాయి. పట్టణంలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్‌తో పాటు, శానిటరీ హెల్త్ సెక్రకటరీ, 12 సచివాలయల్లో 12 మంది శానిటరీ సెక్రటరీలు, 12 మంది ఎమ్యునిటీ సెక్రటరీలు, ప్రతి సచివాలయంలో ఏఎన్ఎంలు ఉన్నారు. వీరికి అసలు

మున్సిపాలిటీలో బ్లీచింగ్, సున్నం ఉన్నాయో కూడా తెలియని దుస్థితి. ఏడాదిలో ఐదుసార్లు అధికారికంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు జరిగాయి.. ఏ సమావేశంలో కూడా ఏ సచివాలయం పరిధిలో బ్లిచింగ్, సున్నం ఎంత స్టాక్ ఉంది.. ఏఏ వార్డుల్లోని ట్యాంకులను క్లోరినేషన్ చేశారనేది వెల్లడించిన దాఖలాలు లేదు. మున్సిపల్ కమిషనర్‌లు ఇప్పటికి ముగ్గురు మారినా.. తూతు మంత్రంగా సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించి..మమ అనిపించడం తప్ప క్షేత్ర స్థాయిలో చర్యలు శూన్యం.

నీటి కాలుష్యంతో రోగాలు ఖాయం..

పట్టణంలో ఏదో కొన్ని వార్డులు తప్పిస్తే.. మిగతా వార్డులన్నింటికీ పైప్‌లైన్ ద్వారానే నీటి సరఫరా జరుగుతుంది. ఏ వార్డు చూసిన ఏముంది గర్వ కారణం అన్నట్లు .. ఎక్కువ వార్డుల్లో వాటర్ పైప్‌లైన్లు మురికి నీటి కాలువల్లోనే దర్శనమిస్తుంటాయి. పొరపాటును లీకు పడింది అంటే మురికి నీరు పైపుల్లో కలిసి దురద, జిలతో పాటు, చర్మ వ్యాధులు, డయేరియా వచ్చే ప్రమాదం ఉందని వైద్య అధికారులు చెప్తున్నారు. తక్షణ చర్యగా మురికినీటి కాలువల్లో ఉన్న పైపులను గుర్తించి, దిమ్మెలు ఏర్పాటు చేసి వాటిపై పైప్‌లైన్ రన్నింగ్ చేయిస్తే ఎటువంటి లీకులు పడినా.. పైపులు మరమ్మతులకు గురైనా నీటి కాలుష్యం జరిగే అవకాశం ఉండదు.

ఆ మూడు వార్డుల్లో పరిస్థితి దయనీయం..

పట్టణంలోని శంఖవరం, చింతలపాలెం గ్రామాల్లో 3,4,5 వార్డులున్నాయి. ఆయా వార్డుల్లో ఎక్కువ మంది ఎస్సీ, బీసీ, మైనార్టీ సామాజికక వర్గాలకు చెందిన వారు అధికంగా నివసిస్తుంటారు. ఆయా వార్డుల పరిధిలో 5 ప్రాథమిక పాఠశాలలు ఉండగా, ఒక ఉన్నత పాఠశాల ఉంది. సుమారు 12వేలకు పైగా జనాభ ఉన్నారు. శంఖవరంలో ఒక ఓహెచ్‌ఆర్ ట్యాంక్ ఉండగా.. చింతలపాలెంలో ఒక ఓహెచ్‌ఆర్ పెద్ద ట్యాంకులు ఉన్నాయి. ప్రతి నిత్యం వేల లీటర్ల నీటి సరఫరా వాటి ద్వార ప్రజలుకు జరుగుతుంది. ఆరెండు ట్యాంకులు ఏళ్ల కాలం నుంచి కనీసం శుభ్రం పరిచిన దాఖలాలు లేవు. కనీసం ట్యాంకులపై ఎక్కేందుకు నిచ్చెనలు కూడా విరిగి పోయి దర్శనమిస్తున్నాయంటే అతశయోక్తికాదు. శంఖవరం వాటర్ సరఫరాకు సంబంధించి ఎయిర్‌వాల్ కూడా చెత్త చెదారంతో, మురికి నీటితో నిండి పోయింది. ఇక ఎస్సీ పాలెంలోని మినీవాటర్ ట్యాంక్ అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ట్యాంక్ చుట్టూ డ్రైనేజీ నీరు నిలిచిపోయాయి. ట్యాంక్ కుళాయిలు ఇరిగి పోవడంతో నీటి లీకేజీతో దిమ్మెపాచి పట్టింది. ఇలా సంఘటనలో పట్టణంలో అనేక చోట్ల ఉన్నాయి.

ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేద్దాం



బింగినపల్లిలో బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

సింగరాయకొండ: హామీలు అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని వైఎస్సార్ సీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని బింగినపల్లిలో గురువారం రాత్రి బాబు ష్యూరిటీ– మోసం గ్యారంటీ , పార్టీ గ్రామ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు మసనం వెంకట్రావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ–మోసం గ్యారంటీ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ జెట్టి విజయలక్ష్మి, పార్టీ నాయకులు జెట్టి జానకి రామరెడ్డి, సామంతుల శ్రీకాంత్‌రెడ్డి, కోమిట్ల వెంకారెడ్డి, నూకసాని ప్రసాద్, పిట్టు భానుశంకర్, పెదనబోయిన నాగార్జునరెడ్డి, ద్వారం ఓబుల రెడ్డి, చేవూరి వెంకటేశ్వర్లు, మురళి, కొండలు, పెదనబోయిన వెంకటేశ్వర్లు, రాజు రవి, బాలకృష్ణ, మేడిద శివ, మేడిద కృష్ణ, కె. జయరామిరెడ్డి, పైడి వెంకట సుబ్బయ్య, ఎం సుందరరెడ్డి, సంజీవయ్య, చొప్పర వెంకన్న,షేక్ మహమ్మద్‌బాషా, గాదంశెట్టి గుప్తా, చుక్కాకిరణ్‌కుమార్, గొల్లపోతు గోవర్దన్, సోమిశెట్టి సురేష్, షేక్ కరీం , బుజ్జమ్మ, షేక్ నౌషాద్, గోళ్లమూడి అశోక్‌రెడ్డి, బల్లెల ప్రభాకరరెడ్డి, చిమట తాతయ్య, దాసరి శేషయ్య, గాలి బుజ్జి, పాకనాటి సుబ్బారెడ్డి, అరవ శ్రీనివాసులరెడ్డి, పురిణి దేవ, పాకనాటి రమణారెడ్డి, నవీన్‌రెడ్డి, మాదాల శంకర్, నరేష్, సాయికోటి, షేక్ అల్లాఉద్దీన్, హనుమంతరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగని పొగాకు బేళ్ల తిరస్కరణ



కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో రోజు రోజుకి తిరస్కరణ బేళ్లు ఎక్కువుతున్నాయి. ఒక పక్క బేళ్ళు తిరస్కరణ మరో పక్క లోగ్రేడు పొగాకు రోజురోజుకి తగ్గుతున్న ధరలను చూసి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గురువారం నిర్వహించిన వేలంలో 267 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. వేలం కేంద్రానికి పొందూరు గ్రామానికి చెందిన రైతులు వేలానికి 776 బేళ్లను తీసుకురాగా 509 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.281, కనిష్ట ధర రూ.160, సరాసరి ధర రూ.233.57గా నమోదైంది. వేలంలో 33 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో గురువారం నిర్వహించిన వేలంలో పొగాకు గరిష్ట ధర కేజీ రూ. 281 పలికిందని వేలం నిర్వహణ అధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని చౌటపాలెం, రామాయపాలెం, కొండపి, పోలిరెడ్డిపాలెం, దాదా నాయుడుపాలెం, దాసిరెడ్డి పాలెం గ్రామాలకు చెందిన రైతులు 930 బేళ్లను వేలానికి తీసుకురాగా అందులో 676 బేళ్లు కొనుగోలు అయ్యాయి. వ్యాపారులు వివిధ కారణాలతో 254 బేళ్లను తిరస్కరించారు. పొగాకు కనిష్ఠ ధర కేజీ రూ.159, సరాసరి ధర కేజీ రూ. 242.10 నమోదైంది. వేలంలో 23 కంపెనీలు చెందిన వ్యాపార ప్రతినిధులు పాల్గొన్నారు.

ధర్నాను జయప్రదం చేయండి



వాల్‌పోస్టర్లు విడుదల చేస్తున్న దద్దాల శ్రీను

కనిగిరిరూరల్: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 2న కలెక్టరేట్ వద్ద ఫ్యాప్టో ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఫ్యాప్టో జోనల్ కన్వీనర్ దద్దాల శ్రీనివాసులు పిలుపు నిచ్చారు. స్థానిక కార్యాలయంలో గురువారం వివిధ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో జోనల్ కన్వీనర్ దద్దాల శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు బోధన తప్ప ఇతర బోధనేతర కార్యక్రమాలు లేకుండా చేయాలన్నారు. వివిధ డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 2న కలెక్టరేట్ వద్ద జరిగే ధర్నాకు ఉపాధ్యాయులంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులు పి రాజ్‌కుమార్, రమణారెడ్డి, సానికొమ్ము శ్రీనివాసులరెడ్డి, లక్కిపోగు ఆంథోని తదితరులు పాల్గొన్నారు.

పామూరు: ఉపాధ్యాయుల డిమాండ్లు, సమస్యలు పరిష్కారం కోరుతూ ఒంగోలులో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఫ్యాప్టో పామూరు డివిజన్ నాయకులు షేక్.నాయబ్‌రసూల్ పిలుపునిచ్చారు. స్థానిక 05వ వార్డు పాఠశాలలో ఫ్యాప్టో సమావేశం గురువారం సాయంత్రం నిర్వహించారు. ఫ్యాప్టో నాయకులు జి.నరసింహారెడ్డి, ముప్పాళ్ల సురేష్, తోట రమేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు బి.వెంగళరెడ్డి, వి.శ్రీనివాసులు, పాదుషా పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతులు



నగదు బహుమతి అందజేస్తున్న హెచ్‌ఎం

టంగుటూరు: విద్యార్థులు లక్ష్యాలకు అనుగుణంగా చదువుకొని ఉన్నత స్థానాలు పొందాలని ప్రధానోపాధ్యాయుడు రాంబాబు అన్నారు. మండలంలోని జమ్ములపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గడ్డం శిల్ప మెమోరియల్ ఆధ్వర్యంలో ఏడో తరగతి విద్యార్థులకు మొదటి బహుమతి సీహెచ్ లాస్య రూ. 5116, రెండో బహుమతి వర్షిణికి రూ. 2116 బహుమతి అందించారు.

మహబూబ్ ముంతాజ్‌కు ఘన సన్మానం



దంపతులను సన్మానిస్తున్న దద్దాల నారాయణ, కదిరి బాబురావు, బన్నీ, తిరుపతిరెడ్డి, నేతలు

కనిగిరిరూరల్: విధి నిర్వహణలో అంకితభావంతో, నిబద్ధతతో పనిచేసి ఎందరికో ఆదర్శవంతంగా నిలిచిన మహబూబ్ ముంతాజ్ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చారని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని ఏరువారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ సతీమణి మహబూబ్ ముంతాజ్ ఉద్యోగ విరమణ సన్మాన సభ స్థానిక ఎంబీఆర్ కళ్యాణ మండపంలో గురువారం ఘనంగా జరిగింది. వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ఎందరినో ఉన్నతులుగా తీర్చిదిద్దిన ఉత్తమ ఉపాధ్యాయురాలు, ఆదర్శ వంతురాలు మహబూబ్ ముంతాజ్ అని కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే, విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు కదిరి బాబురావు పీడీసీసీబీ మాజీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎంపీపీలు దంతులూరి ప్రకాశం, గాయం సావిత్రి, అత్యాల జఫన్య, రామన తిరుపతిరెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మాజీ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, మాజీ ఎంపీపీ గాయం బలరాంరెడ్డి, వైద్యులు రామయ్య నాయుడు, మర్రి ధనుంజయుడు, ఎస్ సుబ్బారెడ్డి, ఆవుల శ్రీనివాసులరెడ్డి, ఆవుల కృష్ణారెడ్డి, ఎస్‌కే రసూల్, విద్యుత్ డీఈఈ ఆర్ ఉమాశంకర్, తహసీల్దార్ ఏవి రవి శంకర్, డిప్యూటీ డీఈఓ శ్రీనివాసరావు, ఎంఈఓలు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్కలు నాటుతున్న ఎంఈఓలు, హెచ్‌ఎం, ఎన్‌జీఓ

పామూరు: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంఈఓలు పి.కోటిరెడ్డి, జ.కరుణకుమారి అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం జెడ్పీహెచ్ఎస్‌లో గురువారం పాఠశాల హెచ్‌ఎం సయ్యద్ ఇసాక్ ఆధ్వర్యంలో ఎన్‌జీఓ నాయబ్‌రసూల్ మొక్కలు నాటి చేపట్టారు. ఈసందర్భంగా ఎంఈఓలు మాట్లాడుతూ పచ్చనైన పుడమిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దీనికోసం విద్యార్థి దశనుండే కనీసం ఏడాదికి ఒక మొక్కయినా నాటి సంరక్షించాలన్నారు. అనంతరం మొక్కల పెంపకం ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. ఎన్‌జీఓ. డాక్టర్ షేక్.నాయబ్‌రసూల్, పేట తిరుపతిరెడ్డి, యం.రామస్వామి, గుత్తి కొండలరావు, మచ్చా ఖాజాహుస్సేన్, ఖాదర్‌వలి, రహిమాన్, ప్రసాద్, పలువురు పాల్గొన్నారు.

5న విద్యుత్ కార్యాలయం వద్ద ధర్నా



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నేతలు

పామూరు: స్మార్ట్ మీటర్ల ఏర్పాటును తక్షణం నిలిపి వేయాలని సీపీఎం జిల్లా నాయకుడు సయ్యద్ హనీఫ్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో గురువారం విద్యుత్ కార్యాలయం వద్ద చేపట్టనున్న ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ప్రజల అనుమతి లేకుండా ఇంటింటికి స్మార్ట్ మీటర్లను బిగించి ప్రజలపై పెనుభారాన్ని మోపేలా విద్యుత్ రంగాన్ని కార్పొరేట్‌పరం చేయడం సరైందికాదని హెచ్చరించారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటును నిలిపివేయడంతో పాటు ఇప్పటికే బిగించిన స్మార్ట్ మీటర్లను తొలగించాలన్నారు. విద్యుత్ కార్యాలయం వద్ద చేపట్టే ధర్నాకు పెద్దసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. సమావేశంలో కె.మాల్యాద్రి, షేక్.ఖాదర్‌బాషా, బి.నాగేశ్వరరావు, కాశీ శంకర్ పాల్గొన్నారు.

జగన్ పర్యటనపై ఆంక్షలు సిగ్గుచేటు

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి వస్తున్న ఆదరణ చూడలేక ప్రభుత్వం కుట్రపూరితంగా విధిస్తున్న ఆంక్షలు సిగ్గుచేటని పార్టీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తీవ్రంగా మండిపడ్డారు. నెల్లూరు పర్యటన సమయంలో గ్రామాల చుట్టూ జేసీబీలతో గుంతలు తీయడం, కంచెలు వేయడం, వేలాది మందికి నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. ఇలాంటి పరిస్థితి గతంలో ఎప్పుడూ లేదన్నారు. దేశంలోనే అత్యంత ప్రజాదరణ కల్గిన కొద్ది మంది నేతల్లో వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఒకరని కొనియాడారు. జనం నుంచి జగన్‌ను ఎవరూ వేరు చేయలేరన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారన్నారు.

మానవ హక్కులపై అవగాహన అవసరం

సీఎస్‌పురం(పామూరు): మానవ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ మహ్మద్ హుస్సేన్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు ఎస్టీకాలనీలో గురువారం పౌరహక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ భావస్వేచ్ఛ హక్కు ఉందన్నారు. వ్యక్తులు తమ హక్కులు ఉపయోగించుకునే సమయంలో ఇతరుల హక్కులకు భంగం కలగకుండా చూడాలన్నారు. బడిఈడు పిల్లలందరినీ పాఠశాలకు పంపాలని, ఎవరైనా బడిఈడు పిల్లలచేత కూలీ పనులు చేయిస్తుంటే సహించేది లేదన్నారు. విద్యతో అభివృద్ధి, హక్కుల పరిరక్షణ, వినియోగం సాధ్యమన్నారు. డిప్యూటీ తహసీల్దార్ పొన్నరుసు వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలం పరిశీలన

సింగరాయకొండ: మండల కేంద్రంలోని డ్రైవర్‌పేట సర్వే నంబర్ 686–2 లోని ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతమవుతుందని, కాపాడాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్ కోటి మాదిగ జేసీకి ఫిర్యాదు చేశారు. దీనిపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కళావతి ప్రభుత్వ స్థలాన్ని పరిశీలించారు. కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని ఎంఆర్‌పిఎస్ నాయకులు కళావతికి విజ్ఞప్తి చేశారు. నివేదికను జేసీకి అందజేస్తామని చెప్పారు.

7న వాహనాల వేలంపాట

కనిగిరిరూరల్: కనిగిరి ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ నేరాల్లో పట్టుబడిన నాలుగు ద్విచక్రవాహనాలకు వాహనాలను ఈనెల 7న ఉదయం 10 గంటలకు స్థానిక ఎక్సైజ్ కార్యాలయం వద్ద బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ ఆర్ విజయభాస్కర్‌రావు తెలిపారు. ఆసక్తి కల్గిన వారు వేలంలో పాల్గొనాలని సీఐ కోరారు.